Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం


# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 192 | Thusday : 09.07.2025 | Price : 3/- | Pages : 4

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :192 | బుధవారం 9 జూలై 2025 | వెల : 3 | పేజీలు : 4



## డ్రీమ్‌లైనర్లు భద్రమే..

- 1000కి పైగా విమానాలున్నాయ్:
- ఆ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది
- అధికారిక దర్యాప్తు నివేదిక కోసం వేచిచూస్తున్నాం
- ప్రమాద ఘటనపై ఎయిరిండియా



## సీఎంగా డీకే శివకుమార్?

- వందమంది ఎమ్మెల్యేల మద్దతు
- రాష్ట్రంలో ఎక్కువ శాతం మంది ఎమ్మెల్యేలు డీకేఎస్ వెంట ఉన్నారు
- రాష్ట్రంలో సీఎం, డిప్యూటీ సీఎం పదవుల్లో పెనుమార్పులు చోటు చేసుకోనున్నాయనే ఊహాగానాలు



## పురుషులకూ ఉచిత బస్సు ప్రయాణం?

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తరహాలోనే
- చర్చనీయంగా సీఎం సలహాదారు బసవరాజ రాయరెడ్డి వ్యాఖ్యలు
- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తోంది.

## ఏపీ సుభిక్షం కావాలన్నదే
# తమ ధ్యేయం



- బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదు
- జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండి పోవడం శుభపరిణామం
- రిజర్వాయర్లు.. ఆధునిక దేవాలయాల వంటివి
- నీళ్లు ఇస్తే రైతులు బంగారం పండిస్తారు
- సాగు బాగుండాలంటే నీళ్లు ఉండాలి
- సంపద సృష్టిస్తాం.. అభివృద్ధి చేస్తాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, శ్రీశైలం**

రాయలసీమను రతనాల సీమ చేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండి పోవడం శుభపరిణామమని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలంలో 200 టీఎంసీల నీరు ఉందన్నారు. మంగళవారం శ్రీశైలం సమీపంలోని సున్నిపెంటలో నీటి వినియోగదారులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రిజర్వాయర్లు.. ఆధునిక - మిగతా3లో

## ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం..
# ఏపీ లిక్కర్ స్కామ్

- "గత ప్రభుత్వం ఐదేళ్లు ఇసుకలో భారీ దోపిడీ చేసింది
- లిక్కర్ స్కామ్‌లో చీమల పుట్ట కదుపుతుంటే అందరి పేర్లు బయటకు వస్తున్నాయి
- మంత్రి కొల్లు రవీంద్ర



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, కృష్ణా**

ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం ఏపీ లిక్కర్ స్కామ్ అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణా జిల్లాలోని నాగాయలంక మండలం, సోర్లగొంది గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గత ప్రభుత్వం ఐదేళ్లు ఇసుకలో భారీ దోపిడీ చేసింది. లిక్కర్ స్కామ్‌లో చీమల పుట్ట కదుపుతుంటే అందరి పేర్లు బయటకు వస్తున్నాయి. - మిగతా3లో

## బస్తర్‌లో మందుపాతర పేలుడు..



## బోనాల జాతర శాంతియుతంగా జరిగేలా చర్యలు

- జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్

## సవాల్ విసిరి తప్పించుకున్నవెందుకు?

- సీఎం రేవంత్‌ను సూటిగా ప్రశ్నించిన కేటీఆర్
- సీఎం రాకుంటే మంత్రులు వచ్చినా చర్చకు సిద్ధం
- ఇప్పుడు కాకుంటే ఇంకెప్పుడైనా రెడీ
- అసెంబ్లీకైనా వస్తం..కానీ మైక్ కట్ చేయద్దు
- ముఖ్యమంత్రి ఒప్పుకొంటే ఆయన చాలెంజ్‌ను స్వీకరిస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్






## నాలుగు పార్టీలకు
## ఉపఎన్నిక
# పరీక్ష

- జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ కు అనివార్యంగా ఉండాలి
- లేకపోతే పార్టీ నాయకత్వంపై మరింత అసంతృప్తులు
- మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది
- అయితే గతంలో సిట్టింగ్ శాసనసభ్యుడు మరణిస్తే ఉప ఎన్నికలో ఏకగ్రీవం కావడం సంప్రదాయంగా వస్తుంది

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, హైదరాబాద్**

తెలంగాణ కాంగ్రెస్ కు నిజంగా ఇది అగ్ని పరీక్ష. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ కు అనివార్యంగా ఉండాలి. లేకపోతే పార్టీ నాయకత్వంపై అసంతృప్తులు మరింత పెరుగుతాయి. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఆరు నెలల్లోనే జరుగుతుంది. మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. అయితే గతంలో సిట్టింగ్ శాసనసభ్యుడు మరణిస్తే ఉప ఎన్నికలో ఏకగ్రీవం కావడం సంప్రదాయంగా వస్తుంది. కానీ కంటోన్మెంట్ ఉప ఎన్నిక తర్వాత అది తెలంగాణలో కనిపించడ లేదు. 2023లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఉప ఎన్నిక ఏకగ్రీవం కాలేదు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ లు పోటీ చేశాయి. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణేశ్ విజయం సాధించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ మూడు పార్టీలూ పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కాబట్టి ఎటూ ఆ పార్టీ తమ అభ్యర్థిని బరిలో దింపుతుంది. అలాగే బీజేపీ కూడా ఖచ్చితంగా తన పార్టీ నుంచి అభ్యర్థిని పోటీకి దింపుతుంది. ఇక కాంగ్రెస్ కూడా అధికారంలో ఉండటంతో ఖచ్చితంగా తన అభ్యర్థిని గెలిపించుకునే దిశగా ప్రయత్నిస్తుంది. అయితే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సంపన్నులు ఎక్కువగా ఉన్నట్లే పేద, మధ్య తరగతి ప్రజలు కూడా ఎక్కువగా ఉన్నారు. అందుకే ఈ నియోజకవర్గంలో గెలుపోటములను అంచనా వేయలేం. ఎందుకంటే రాష్ట్రంలో పరిస్థితులను బట్టి ఈ నియోజకవర్గ ప్రజలు వెళ్లే అవకాశాలున్నాయి.కొనసాగుతున్న సహాయక చర్యలు మైనారిటీలూ ఎక్కువే... జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో మైనారిటీల సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. ఇక్కడ మైనారిటీ వర్గాలే కాకుండా ఉన్నతస్థాయి వర్గాల ప్రజలు కూడా అధికంగానే ఉండటం, కమ్మ, రెడ్డి సామాజికవర్గాలతో పాటు మిగిలిన కులాల వారు కూడా అధికంగా ఉండటంతో కాంగ్రెస్ తమకుకు అనుకూలం ఉంటుందని భావిస్తున్నారు. మరొక వైపు ప్రస్తుతం ఎంఐఎం కాంగ్రెస్ కు పరోక్షంగా మిత్రపక్షంగా ఉంది. ఎంఐఎం సహకారం కనుక కాంగ్రెస్ నేరుగా తీసుకుంటే ఇక్కడ గెలుపు కాంగ్రెస్ కు నల్లేరు మీద నడకే అవుతుంది. - మిగతా3లో

## కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వం విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 08:**
కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలిఅడుగు కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గం కుప్పం మున్సిపాలిటీ 161, 162 బూత్‌ల పరిధిలో పాల్గొన్నాను. ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాను. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశాను. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చాను.

## కుప్పం రైల్వే సమస్యలపై వినతి



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 08:**
కుప్పం రైల్వే సమస్యలపై బెంగళూరు డివిజన్ సౌత్ వెస్ట్రన్ రైల్వే మేనేజర్ చైతన్య కృష్ణను బిజెపి నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా బెంగళూరు నుండి కుప్పం మీదుగా విజయవాడకు వందే భారత్ రైలుతో పాటు కుప్పం నుండి బెంగళూరుకు పుష్పుల్ రైలు అదనపు ట్రిప్ పొడిగించాలని వినతి పత్రాన్ని అందించినట్లు బిజెపి కుప్పం ఇంచార్జ్ తులసీనాథ్, వడివేలు, శ్రీధర్ తెలిపారు. బెంగళూరు నుండి కుప్పం మీదుగా చెన్నైకి రాకపోకలు సాగిస్తున్న వందే భారత్ రైలుకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వాలని, బెంగళూరు విశాఖపట్నం వీక్లీ ఎక్స్ప్రెస్ రైలును డైలీ నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అమరావతి రాజధానికి వెళ్లేందుకు వీలుగా వందే భారత రైలు విజయవాడ వరకు నడపాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తులసి నాథ్ తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనకు 500 మందికి మాత్రమే అనుమతి...

**ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 08:**



మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 9వ తేదీ చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం లో మామిడి కాయల యార్డ్‌నందు మామిడి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొం టారు ఈ కార్యక్రమానికి 500 మంది మాత్రమే అనుమతి ఉన్నది. లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండటానికి మరియు ఇతర జిల్లాల్లో జరిగిన కొన్ని సంఘటనల కారణంగా కార్యక్రమానికి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన కుండా ఉంటే మంచిదని ఎస్ఐ సుమన్ తెలిపారు అలాగే శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలిగితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు కనుక ఎస్ఆర్ పురం వైసిపినాయకులు, ప్రజా ప్రతినిధులు, మరియు కార్యకర్తలు పాల్గొనకుండా ఉండాలని ఎస్సై సుమన్ తెలిపారు.

## వి.కోటలో వైయస్సార్ 76వ జయంతి...

**వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 08:**
చిత్తూరుజిల్లా పలమనేరునియోజకవర్గ . వీకోట పట్టణంలో వైయస్సార్ సర్కిల్లో గల డాక్టర్ దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని వైకాపాకుటుంబ సభ్యులు భారీ ఎత్తున చేరుకొని రాజశేఖర్ రెడ్డి విగ్ర హానికి పాలాభిషేకం చేసి అనంతరం భారీ పూలమాలలు అలంకరించి పూజలు నిర్వహించినారు.అనంతరం భారీ కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టినారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి పిఎన్ నాగరాజ్ మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రం ఉన్నన్ని రోజులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో ఉండిపో తాడని ఆయన పరిపాలనలో సంక్షేమ పథకాలు అనేకంగా అమలు చేశారనికానీ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి ప్రజలనుమోసంచేసి గద్దెనెక్కి ప్రజల ను నిలువునా దోచేస్తున్నారని ఒక్క పెన్ష న్లుమాత్రమే ఇస్తూ మిగిలినవన్నీ మరుగు న పడేస్తున్నారని ఈ విషయాలను ప్రజలు గుర్తుపెట్టుకుంటారని రాబోవు రోజులలో ప్రజలేకూటమి ప్రభుత్వానికి గుణపాఠం నేర్పుతారని కూటమే ప్రభుత్వంపై ఎద్దేవా చేసినారు. మండల ఎంపీపీ కే యువరాజ్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి బాటలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నడు చుకుంటూ ప్రజలకు అనేక సేవలు అందించి ఇచ్చిన హామీల ప్రకారం ప్రజలకు అన్నీ చేసినారని కానీ ఈ కూటమి ప్రభుత్వ వచ్చినప్పటి నుండి ప్రజలకు పెన్షన్లు తప్ప ఇంకేమీ ఇవ్వలేని ప్రభుత్వమని ఈ ప్రభుత్వానికి ప్రజలే రాబోవు రోజుల్లో గుణపాఠం నేర్పి ఇండ్లకు సాగనంపుతారని ఎద్దేవ చేసినారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైకాపా కుటుంబ సభ్యులతో పాటు సర్పంచులు వార్డు మెంబర్లు ఎంపీటీసీలు మాజీలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఫ్యాక్టరీలకు తరలిపోతున్న కలప...

### చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

**పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 08**



చిత్తూరుజిల్లా పలమనేరు నియోజకవర్గం పలమనేరు రూరల్ మండలం కొలమాసనపల్లె గ్రామం,చుట్టుపక్కల ప్రాంతాల నుండి నిత్యం పచ్చని చెట్లు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా యదేచ్చగా నరికి వేసి ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు. కొంత మంది దుండగులు. పట్టిం చుకోవలసిన అధి కారులు అటువైపు కన్నెత్తి చూడకుండా ఉండడం ఏంటని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పేపర్లో కథనాలు వస్తున్నా కూడా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఆస్యా స్పదంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలా నిత్యం పచ్చని చెట్లు నరికి వేయడం వలన పర్యావరణం నశిస్తుందని ప్రకృతి ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో వర్షాలు కురిసే దాంట్లో,ఆక్సిజన్ విడుదల కావాల న్నా చెట్లు పాత్ర అందరికీ తెలిసిందే. ఇలాంటిది ఎప్పటికప్పుడు యదేచ్చగా చెట్లను కొట్టివేసి ఫ్యాక్టరీలకి అమ్ముకుంటూ పబ్బం గడుపుతున్న వ్యక్తులపైవాల్టా చట్టం కేసు నమోదు చేసి ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పిఎం విశ్వకర్మ ద్వారా అనుమతులు మంజూరు చేసి లబ్ధిదారులకు శిక్షణ అందించండి

### పరిశ్రమల స్థాపనకు సింగల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 08:**
జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగల్ విడో ద్వారా అనుమతులు మంజూరు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (%ణ×జూజ%) సమావేశం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో పరిశ్రమల స్థాపన జరిగితే యువతకు పత్యక్ష ఉపాధి లభిస్తుందని, పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు వేగవంతం చేయాలని ఆదేశించారు. యువతకు ఉపాధి కల్పనకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.8.39 కోట్లతో 547 సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ద్వారా ఉత్పత్తులు ప్రారంభించడం జరిగిందని, తద్వారా 1604 మందికి ఉపాధి లభించడం జరిగిందన్నారు. రూ.3494 కోట్లతో 13 పెద్ద మరియు మాధ్యమ, రూ.117 కోట్లతో 38 సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమల స్థాపనకు సింగల్ విండో పద్ధతిలో అనుమతులు మంజూరు చేయడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించినట్లైతే సుమారు 20 వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 2025 నుండి ఇప్పటి వరకు సింగల్ డెస్క్ విధానం లో 532



దరఖాస్తులు అందగా అందులో 520 దరఖాస్తులు ఆమోదించడం జరిగిందని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతున్నదని, అందిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి మంజూరు చేయాలని బ్యాంకర్ లకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. నియోజకవర్గ, మండల స్థాయిలో పిఎంజిఈ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు జూలై రెండవ వారం నుంచి, గ్రామ వార్డు సచివాలయాలలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్లకు ప్రభుత్వం అమలు చేసే వివిధ యాప్ పైన శిక్షణ తరగతు కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జిఎంను ఆదేశించారు. పిఎం విశ్వకర్మ యోజన కింద 2,131 యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి ఇప్పటి వరకు 1,843 మందికి లబ్ధి చేకూర్చి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఎంఎస్ ఎం ఈ లకు ప్రోత్సాహకాలు సంబంధించి జిల్లా స్థాయి కమిటీ ద్వారా మే 2025 నుండి జూలై మొదటి వారం వరకు అందిన దరఖస్తులను పరిశీలించి 80 యూనిట్లకు గానూ రూ.2.22 కోట్లు సబ్సిడీ మంజూరుకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. ఈజ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్ సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఈ సర్వేలో వివిధ సంబంధిత శాఖల ద్వారా లబ్దిదారులకు అందిన సేవల సంతృప్త స్థాయిని అంచనా వేయడం జరుగుతుందన్నారు. వచ్చే సమావేశంలో కచ్చితంగాడిఆర్డిఏ అధికారులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారుఈ కార్యక్రమంలో జిఎం ఇండస్ట్రీ సి సూరిబాబు, డిప్యూటీ కమిషన్ ఆఫ్ కమర్షియల్ టాక్స్ శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ APIIC వై.వి కే సుబ్బారావు,fappsia ప్రతినిధి కే మధుసూదన్, ఫుడ్ ప్రాసెస్ అసోసియేషన్ ప్రతినిధి కే గోవిందబాబు తదితరులు పాల్గొన్నారు.

## వి.కోటలో వైయస్సార్ 76వ జయంతి



**వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 08:**
చిత్తూరుజిల్లా పలమనేరునియోజకవర్గ . వీకోట పట్టణంలో వైయస్సార్ సర్కిల్లో గల డాక్టర్ దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని వైకాపాకుటుంబ సభ్యులు భారీ ఎత్తున చేరుకొని రాజశేఖర్ రెడ్డి విగ్ర హానికి పాలాభిషేకం చేసి అనంతరం భారీ పూలమాలలు అలంకరించి పూజలు నిర్వహించినారు.అనంతరం భారీ కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టినారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర వైకాపా ప్రధాన కార్యదర్శి పిఎన్ నాగరాజ్ మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రం ఉన్నన్ని రోజులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో ఉండిపో తాడని ఆయన పరిపాలనలో సంక్షేమ పథకాలు అనేకంగా అమలు చేశారనికానీ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి ప్రజలనుమోసంచేసి గద్దెనెక్కి ప్రజల ను నిలువునా దోచేస్తున్నారని ఒక్క పెన్ష న్లుమాత్రమే ఇస్తూ మిగిలినవన్నీ మరుగున పడేస్తున్నారని ఈ విషయాలను ప్రజలు గుర్తుపెట్టుకుంటారని రాబోవు రోజులలో ప్రజలేకూటమి ప్రభుత్వానికి గుణపాఠం నేర్పుతారని కూటమే ప్రభుత్వంపై ఎద్దేవా చేసినారు. మండల ఎంపీపీ కే యువరాజ్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి బాటలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నడుచుకుంటూ ప్రజలకు అనేక సేవలు అందించి ఇచ్చిన హామీల ప్రకారం ప్రజలకు అన్నీ చేసినారని కానీ ఈ కూటమి ప్రభుత్వ వచ్చినప్పటి నుండి ప్రజలకు పెన్షన్లు తప్ప ఇంకేమీ ఇవ్వలేని ప్రభుత్వమని ఈ ప్రభుత్వానికి ప్రజలే రాబోవు రోజుల్లో గుణపాఠం నేర్పి ఇండ్లకు సాగనంపుతారని ఎద్దేవ చేసినారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వైకాపా కుటుంబ సభ్యులతో పాటు సర్పంచులు వార్డు మెంబర్లు ఎంపీటీసీలు మాజీలు తదితరులు పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 08:**
అన్నమయ్యజిల్లా పీలేరు పెద్దిరెడ్డి గారి పల్లెలో కంభం వాసుదేవరెడ్డి పార్థివదేహా నికి మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి,నివా ళులర్పించారు.కుమారులను కంభం భాస్కర్ రెడ్డి, లను పరామర్శించి సాను భూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి హరిప్రసాద్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి సుంకర చక్రధర్ సర్పంచి లోకనాథ్ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, పెద్దిరెడ్డి, ద్వారకనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఉద్యోగస్తుల అసోసియేషన్ సంఘ కార్యదర్శిగా దేవానంద్

**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 08:**



ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఉద్యోగస్తుల అసోసియేషన్ సంఘ కార్యనిర్వహణ, కార్యదర్శిగా చౌడేపల్లి కి చెందిన రేగంటి దేవానంద నియమితులయ్యారు. ఈమెలకు రాష్ట్రఅధ్యక్షుడు ధర్మయ్య ఉత్తర్వులు జారీ చేసినట్లు దేవానంద్ తెలిపారు. రాష్ట్ర జిల్లా మండల కేంద్రాల్లో ఎస్సీ ఉద్యోగస్తులు పడుతున్న వస్థలను సమస్యల ను తనదృష్టికి తీసుకువస్తే వారి సమస్య లను అయ్యా కార్యాలయాల్లో ఉన్నతాధికారులతో సంప్రదించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన రేగంటి దేవానంద్ తెలిపారు. ఏవైనా ఇబ్బందులు, సమస్య లు ఉంటే నేరుగా 9494066006 నెంబర్కు తెలియజేయాలని ఆయన కోరారు.

## కూటమి పాలనపై ప్రజల్లో సంతోషం

### ప్రజా మద్దతుతో మెరుగైన పాలన

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే అమర్

**పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 08:**



పలమనేరు మండలంలోని కూర్మాయి పంచాయతీ ముడివారిపల్లిలో సూపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు అమరనాథ రెడ్డి,ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో (10 లక్షల విలువైన) 80 శాతం సబ్సిడీతో జై హనుమాన్ కిసాన్ గ్రూప్ కు అందించిన డ్రోన్ నియోజకవర్గంలో మొదటిసారిగా ఆయన ప్రారంభించారు. డ్రోన్ పనితీరును పరిశీలించి దాని పనితీరును అడిగి తెలుసుకున్నారు.10 లీటర్ల కెపాసిటీతో ఎకరాకు పది నిమిషాలలో రసాయనాలను, పురుగు మందులను ఈ డ్రోన్ పిచికారి చేయగల దని అధికారులు తెలియజేశారు. దీంతో కూలీల ఖర్చు, శ్రమ తగ్గడమే గాక రైతుల కు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి చేరుకొని సుపరిపాలనలో అందించిన సంక్షేమపథకాలను త్వరలో చేపట్టనున్న అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. అదేవిధంగా గ్రామంలో నెల కొన్న సమస్యలపై ఆయన తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇనభనాధన్, ఎంపీడీవో భాస్కర్, ఏవో సంధ్యారాణి, డ్రాగో డ్రోన్స్ నిర్వాహకులు మురళి,మండల పార్టీ అధ్యక్షులు నాగరాజురెడ్డి,ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు జగదీష్ నాయుడు పెద్దబ్బ, అమర్నాథ్ రెడ్డి, వెంకట మునిరెడ్డి, స్వతంత్ర బాబు, రాంచంద్ర, గిరి, శీను రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సైరా నరసింహారెడ్డి, యోగి వేమన విగ్రహాల స్థాపనకు

## రెడ్డి సంక్షేమ సంఘం కసరత్తు



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 08:**
అన్నమయ్యజిల్లా పీలేరుకలికిరి పట్టణంలోనిరెడ్డి సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ప్రముఖస్వాతం త్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి (సైరా నరసింహారెడ్డి) మరియు ప్రజా కవి, యోగి వేమన విగ్రహాల స్థాపన కార్యక్రమం విజ యవంతంగా అమలుచేయడానికిసంఘం ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం కలికిరి ధరణి హోటల్ ఆవరణలో రెడ్డి సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. సంఘ అధ్యక్షుడు పులి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతవహించిన ఈ సమావేశంలో, పట్టణ అభివృద్ధిలోరెడ్డి, సామాజిక బాధ్యతను పెంపొందించడంపై, యువతలో నాయకత్వ లక్షణాలను తీర్చిదిద్దడం పై చర్చ జరగింది.ముఖ్యంగా సైరా నరసిం హారెడ్డి,యోగి వేమన విగ్రహాల ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో లాయర్ రాంప్రసాద్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, చాకిరేపల్లి కృష్ణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, వెంకటరెడ్డి రాజారెడ్డి,ప్రతాపరెడ్డి, సుబ్బా రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, వెంక టరమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఘాట్ వద్ద అంజలి ఘటించిన తిరుపతి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు

**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 08:**



శ్రీకాళహస్తి దివంగత ముఖ్యమంత్రి శ్రీవైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఇడువులపాయ, వైయస్సార్ ఘాట్ వద్ద పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి కలిసి నివాళుల ర్పించడం జరిగినది. డిసీసీ అధ్యక్షులు బాల గురవం బాబు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఏనలేని సేవ చేశారని, పేద ప్రజల బాంధవుడు అని, కాంగ్రెస్‌పార్టీ అంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని, వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, వంటి ఎన్నో గొప్ప కార్యక్రమాలను అమలు చేసినటువంటి మహనీయుడు రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, నెల్లూరు జిల్లా ఇంచార్జ్ మాంగాటి గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ తదితరులు పాల్గొన్నారు

# సవాల్ విసిరి తప్పించుకున్నవెందుకు?



హైదరాబాద్ : 'సీఎం రేవంత్‌రెడ్డి..రైతు సమస్యలపై చర్చిద్దాం రమ్మంటే తొక ముడిచి తప్పించుకొని ఢిల్లీకి పారిపోయినవెందుకు? అయినా సవాల్ విసరడం.. బురదజల్లడం.. పారిపోవడం నీకు మొదటి నుంచి అలవాటే, నువ్వు రాకుంటే నీ మంత్రినైనా పంపు చర్చకు సిద్ధం..' అంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మంగళవారం రైతు సమస్యలపై చర్చించేందుకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు వెళ్లే ముందు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ముఖ్య మంత్రి ముచ్చటపడితే తాను చర్చకు సిద్ధమయ్యాయని కేటీఆర్ స్పష్టం చేశారు. గతంలో ఎన్నోసార్లు సవాల్ విసిరి తప్పించుకుపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 'కొడంగల్‌లో ఒడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ చేసి ఆరు నెలలు తిరగకముందే మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేస్తివి..హైదరాబాద్ జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంట అంటివి..అందుకే నువ్వు మాట మీద నిలబడే మనిషిని కాదు కాబట్టే నీ కొరిక మేరకు కొడంగల్‌లోనైనా, కొండారెడ్డిపల్లిలోనైనా, నీ జూబ్లీహిల్స్ ప్యాలెస్లోనైనా.. అంబేద్కర్ చౌరస్తాలోనైనా, చివరికి అసెంబ్లీలోనైనా చర్చకు సిద్ధమని చెప్పినం.. కాదుపోదూ అంటే తటస్థ వేదిక అయినా ప్రెస్‌క్లబ్‌కు మేమే వస్తమని చెప్పినం.. జూలై 8న 11 గంటలకు రమ్మని అడిగినం.. వ్వు తప్పించుకపోతవని తెలుసు.. నీకు బేషజాలు తప్పా బేసిన్ల గురించి తెలియదని మూడు రోజుల టైమిచ్చినం.. అంటూ దెప్పిపొడిచారు. రేవంత్ సవాల్‌ను స్వీకరించి మొన్ననే ప్రెస్‌క్లబ్‌ను బుక్ చేశామని తెలిపారు. ఈ రోజు సీఎం విసిరిన సవాల్‌ను స్వీకరించి కొడంగల్‌లో రైతుబంధు అందని 670 మంది రైతుల జాబితాతో సహా, రుణమాఫీ కానీ రైతుల వివరాలు, రానీ బోనస్, రైతు శ్రేయస్సుకు సంబంధించిన ప్రతి అంశంపై విస్తారంగా చర్చించేందుకు మా నాయకత్వం మొత్తం రైతు సమస్యలపై అధికారికంగా సమాచారం తీసుకొని ఈ రోజు ప్రెస్‌క్లబ్‌కు వెళ్తున్నామని స్పష్టం చేశారు.

**మంత్రులతోనైనా చర్చకు రెడీ..**

ముచ్చటపడి పిలిచిన ముఖ్యమంత్రి ఢిల్లీలో ఉన్నారని తెలిసిందన్నారు. ఒకవేళ ఆయన రాని పరిస్థితుల్లో ఉప ముఖ్యమంత్రో, వ్యవసాయ శాఖ మంత్రో, బాధ్యాతాయుతమైన మరో మంత్రి వస్తరని అనుకుంటున్నామన్నారు. అందుకే సోమాజిగూడ ప్రెస్క్లబ్‌కు బయల్దేరి వెళ్తున్నారన్నారు. 'మా కేం భేషజం లేదు.. ముఖ్యమంత్రే రావాలని లేదు.. ఆయన తరుపున ఉప ముఖ్యమంత్రి వచ్చినా, ఇంకో మంత్రి వచ్చినా వారితో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నం.. చర్చించి వివరాలన్నీ అందజేస్తాం' అని స్పష్టం చేశారు. రైతుల సబ్జెక్టే కాదు.. తెలంగాణ యువత, అశోక్‌నగర్‌లో చాయ్ అడ్డామీద రాహుల్‌గాంధీతో చెప్పించిన 2 లక్షల ఉద్యోగాలపై గానీ, ఆడబిడ్డలకు ఇస్తానన్న నెలకు రూ. 2500 హామీలపై తాము చర్చించేందుకు సిద్ధమా అని ముఖ్యమంత్రి అన్నారు.. ఆయన చెప్పినట్లు ఆ అంశాలపై చర్చించేందుకు సిద్ధమేనని తేల్చిచెప్పారు.

**ఈ రోజు కాకుంటే ఇంకే రోజైనా..**

ముఖ్యమంత్రి మాటమీద నిలబడి చర్చకు వస్తే మంచిదన్నారు. ఒకవేళ ఈ రోజు వీలుకాకుంటే మరోరోజైనా తాము వచ్చేందుకు రెడీగా ఉన్నామని కుండబద్ధలుకొట్టారు. మీరు చెప్పిన సమయం, తేదీ నాడే రెడీగా ఉంటామని స్పష్టం చేశారు. ఏనాడు చర్చకు వచ్చినా రైతులకు కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, మరోసారి సవాల్ విసురుతున్నామని పేర్కొన్నారు.

**అసెంబ్లీలోనైనా చర్చిద్దాం..**

మేం ప్రజల సమక్షంలో తటస్థ వేదికపై చర్చిద్దామంటున్నామని కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఒకవేళ అసెంబ్లీలో చర్చ చేసేందుకు కూడా సిద్ధమేనని చెప్పారు. కానీ గతంలో ఫార్మాసిటీ, ఫార్మర్స్ సమస్యలు లేవనెత్తిన సందర్భాల్లో అధికారపక్షం తమ మైక్ కట్ చేయించదని, సీనియర్లు, మాజీ మంత్రులు మాట్లాడినా ఆరేడుసార్లు మైక్ కట్ చేసిన ఉదంతాలు ఉన్నాయని ఉదహరించారు. అయితే అసెంబ్లీలో చర్చించేందుకు ప్రభుత్వం ఏనాడు సుముఖంగా లేదన్నారు. గతంలో ఫార్ములా-ఈపై, ఫార్మర్స్ సమస్యలపై, ఫార్మాసిటీపై చర్చకు తాము ప్రతిపాదిస్తే తప్పించుకొన్నదని దుయ్యబట్టారు. అందుకే స్పీకర్‌ను ఇబ్బంది పెట్టవద్దని ఉద్ధేశ్యంతో ప్రెస్‌క్లబ్‌లో చర్చించేందుకు సిద్ధమయ్యామని చెప్పారు. అయితే ఇప్పుడు అసెంబ్లీలో చర్చపెట్టి మైక్ కట్ చేయకుండా మాట్లాడే సమయం ఇస్తే, ముఖ్యమంత్రి మాటిస్తే చర్చించేందుకు రెడీగా ఉన్నాం..అయితే తమ ప్రతిపాదనలకు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు.

చేతగాకుంటే తప్పుకొని కేసీఆర్‌కు అప్పజెప్పు..

అసెంబ్లీ సమావేశాలు నిర్వహించమని స్పీకర్‌కు కేసీఆర్ లేఖ రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరడం వింతగా ఉన్నదని ఎద్దేవా చేశారు. 'మరీ కేసీఆరే అసెంబ్లీ పెట్టమని, కేసీఆరే ముందు చెప్పాలని, అన్ని నిర్ణయాలు ఆయననే చేయమంటే సీఎంగా రేవంత్‌రెడ్డి ఎందుకు? మీరు కదా ఆరు గ్యారెంటీలు, 420 హామీలిచ్చింది.. అమలు చేయాల్సిన బాధ్యతమీపైలేదా? అని ప్రశ్నించారు. ఒక వేళ పాలన చేయడానికి చేతగాకుంటే తప్పుకొని కేసీఆర్‌కు అప్పగిస్తే అప్పుడు ఏం జేయాలో అది చేసి చూపెడతామని స్పష్టం

# ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయం



-మొదటిపేజీ తరువాయి

దేవాలయాల వంటివని అభివర్ణించారు. నీళ్లు ఇస్తే రైతులు బంగారం పండిస్తారన్నారు. సాగు బాగుండాలంటే నీళ్లు ఉండాలని చెప్పారు.

**టీడీపీ హయాంలోనే..**

సాగు నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఒక్క రాయలసీమలోనే రూ.12, 500 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ. 2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని గుర్తు చేశారు. రాయలసీమలో అన్ని ప్రాజెక్టుల నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయని సీఎం చంద్రబాబు వివరించారు.

**అదే లక్ష్యం..**

తెలుగు రాష్ట్రాలు బాగుండాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తెలుగు జాతి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ఒక పెద్ద వరం అని అభివర్ణించారు. గోదావరిలో 2 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నాయన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు. పోలవరం పూర్తయితే తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి నీటినే వినియోగిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు.

**బనకచర్ల వరకు నీరు వస్తే..**

ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అనంతపురం జిల్లాలోని లేపాక్షి ఇండస్ట్రియల్ హబ్‌గా మారబోతోందని స్పష్టం చేశారు. శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, శ్రీకాళహస్తి, కాణిపాకం, అహోబిలం, పుట్టపర్తి, కడప దర్గా.. తదితర ప్రదేశాలు మనకు పవిత్రమైన ఆస్తులని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. పోలవరం నుంచి బనకచర్లకు నీరు రావాలన్నారు. గోదావరి నీరు.. బనకచర్ల వరకు వస్తే కరవు అనే మాటే ఉండదని ఆయన పేర్కొన్నారు.

**ఏపీని విధ్వంసం వైపు నుంచి..**

ఏపీని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. సంపద సృష్టిస్తాం.. అభివృద్ధి చేస్తాం.. ఆదాయం పెంచుతామన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు అని చెప్పారు. వైసీపీ హయాంలో పెన్షన్లు రూ.2 వేల నుంచి రూ. 3 వేలు పెంచేందుకు ఐదేళు పట్టిందని.. కానీ కూటమి అధికారంలోకి రాగానే ఆ పెన్షన్లు రూ.4 వేలు చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

**మరో 75 అన్నా క్యాంటీన్లు..**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించామని.. మరో 75 క్యాంటీన్లు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం అమలు చేశామన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు.

**15 నుంచి మహిళలకు..**

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్థన్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, అఖిల ప్రియ, ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

# సీఎంగా డీకే శివకుమార్?

బెంగళూరు: కర్ణాటక కాంగ్రెస్ రాజకీయం రసకందాయంలో పడింది. డిప్యూటీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్‌ను సీఎంను చేయాలంటూ అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బాంబు పేల్చారు. రాష్ట్రంలో ఎక్కువ శాతం మంది ఎమ్మెల్యేలు డీకేఎస్ వెంట ఉన్నారంటూ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు చర్చాంశనీయంగా మారాయి. ఈ క్రమంలో డీకేఎస్ సైతం హస్తినలో పర్యటించడం.. రాష్ట్రంలో సీఎం, డిప్యూటీ సీఎం పదవుల్లో పెనుమార్పులు చోటు చేసుకోనున్నాయనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఎందుకంటే?


2023లో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సిద్ధరామయ్యకు సీఎం పదవి, డీకేఎస్‌కు డిప్యూటీ సీఎం పదవి కట్టబెట్టింది. ఆ సమయంలో పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై డీకేఎస్ వర్గం అంతర్గతంగా అసంతృప్తిని వ్యక్తం చేసింది. పైకి మాత్రం సిద్ధరామయ్య 2.5 సంవత్సరాలు, తర్వాత డీకే శివకుమార్ సీఎం అయ్యేలా ఒప్పందాలు జరిగాయంటూ ప్రచారం చేసింది. ఇప్పుడు ఆ 2.5 సంవత్సరాల గడువు సెప్టెంబర్‌లో ముగియనుండటంతో, డీకే శివకుమార్ మద్దతు దారులు మళ్లీ ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సీపీ యోగేశ్వర్ మాట్లాడుతూ.. 'అవును, చాలా మంది ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌ను సీఎం చేయాలని కోరుతున్నారు. మా జిల్లా ప్రజలు కూడా అదే అభిప్రాయంతో ఉన్నారు' అని చెప్పారు. మరో ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మరో అడుగు ముందుకు వేసి రాష్ట్రంలోని 100 మందికి పైగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌కు మద్దతుగా ఉన్నారు అని పునరుద్ఘాటించారు.

**ప్రతి ఒక్కరికీ ఆశ ఉండొచ్చు**

కర్ణాటక రాజకీయంపై ఇప్పటికే ఆ పార్టీ అధికార ప్రతినిధి రణదీప్ సూర్జేవాలా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్కరికీ ఆశ ఉండొచ్చు. కానీ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు . గతంలో ఇదే వివాదాన్ని పరిష్కరించేందుకు పార్టీ అధిష్టానం రణదీప్ సూర్జేవాలాను మధ్యవర్తిగా వ్యవహరించారు.

**అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం**

మరోవైపు తనని సీఎంను చేయాలంటూ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న డిమాండ్లపై డీకే శివకుమార్ స్పందించారు. నా కోసం మాట్లాడమని నేను ఎవరికీ



చెప్పలేదు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా నాకు అది శిరోధార్యమని స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం మాత్రం సిద్ధరామయ్యను మార్చే ఉద్దేశం లేదని అధికారికంగా ఆయనను మార్చే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. సిద్ధరామయ్యను కొనసాగించాలనే వైఖరిలోనే ఉంది. కానీ డీకే శివకుమార్ వర్గం నుంచి వచ్చే ఒత్తిడి, ఎమ్మెల్యేల మద్దతు,2028 ఎన్నికల దృష్ట్యా పార్టీ తన నిర్ణయాన్ని మార్చుకుంటుందేమోనని డీకే వర్గం భావిస్తోంది. మరి ముందుముందు ఏమవుతుందో చూడాలి మరి

## ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం.. ఏపీ లిక్కర్ స్కామ్



-మొదటిపేజీ తరువాయి

జిల్లాను సర్వనాశనం చేసిన కొడాలి నాని, జోగి రమేష్, వంశీ అవినీతి బాగోతాలు అన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేక ప్రజల్లో అలజడులు సృష్టిస్తున్నారు. అందరం కలిసి జిల్లాలోని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నాం. గాడి తప్పిన పరిపాలనను గాడిలో పెట్టాం. ఒకటో తేదీన జీతాలు, పింఛన్లు ఇస్తున్నాం" అని మంత్రి పేర్కొన్నారు. అనంతరం ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు చదువు భారం కాకూడదని సీఎం చంద్రబాబు తల్లికి వందనం కుటుంబంలోని పిల్లలందరికీ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.

## లెక్కలతో సహా వస్తాం.. శాసనసభలో తేల్చుకుందాం'

-మొదటిపేజీ తరువాయి

ప్రెస్ క్లబ్ కి వచ్చి సవాళ్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చెప్పింది ఏంటి...! నీకు అర్థం అయ్యింది ఏంటి..?, ముఖ్యమంత్రి.. మాజీ ముఖ్యమంత్రిని రమ్మని సవాల్ విసిరితే ఆయన్ను రానివ్వడం లేదు. %జవీ% సవాల్ ను జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రజలకు వాస్తవాలు తెలవాలి. కేసీఆర్‌ను రమ్మంటే ఆయన్ను రానివ్వకుండా ప్రెస్ క్లబ్ ఎవరో వచ్చి సవాళ్లు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రెస్‌క్లబ్‌కు రమ్మంటావా?, ముఖ్యమంత్రి రేవంత్.. మాజీ ముఖ్యమంత్రిని చర్చకు రమ్మని స్పష్టంగా చెప్పారు.. ముఖ్యమంత్రికి ఏ బేసిన్ గురించి తెలియదు. మళ్ళీ ఛాలెంజ్ చేస్తున్నా.. గోదావరి.. కృష్ణా జలాలు.. బేసిన్ గురించి.. ప్రజలకు తెలియ జేయడానికి చర్చించడానికి సిద్ధం. అసెంబ్లీలో చర్చకు మాజీ ముఖ్యమంత్రి రావాలి' అని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## బోనాల జాతర శాంతియుతంగా జరిగేలా చర్యలు

**హైదరాబాద్:** ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ, జీహెచ్‌ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్తు, జలమండలి ఇతర విభాగాల అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్, సర్వీస్ రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున మంత్రులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దొంగతనాలు, శానిటైజేషన్, మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటుకు మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పోలీసు ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## నాలుగు పార్టీలకు ఉపఎన్నిక పరీక్ష

-మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో ఎంఐఎం కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునే వీలుంది. ఎంఐఎం గత ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్ కు మద్దతుదారుగా ఉండటంతో ఆ ఓట్లు బీఆర్‌ఎస్ కు పోలయ్యాయి. ఇప్పుడు కాంగ్రెస్ కు సపోర్టుగా ఉండటంతో ఏం జరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది. బీజేపీని కూడా తక్కువగా అంచనా వేయడానికి లేదు. మోదీ ప్రభావంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొంత పట్టు సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఖచ్చితంగా జూబ్లీహిల్స్ గెలవాలని ఆదేశించి వెళ్లారు. అదే సమయంలో ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ఇది రెఫరండంగా కూడా పార్టీ హైకమాండ్ చూసే అవకాశముంది. సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరును జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో బేరీజు వేసుకునేందుకు పార్టీ అధినాయకత్వానికి ఒక అవకాశం దొరుకుతుంది. అందుకే రాష్ట్ర నాయకత్వానికి అంటే ఇటు పీసీసీ చీఫ్, అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఒకసవాల్ అని చెప్పక తప్పదు.

## బండి ఇదేం భాష...

**వరంగల్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్‌ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం ముదిరింది. తన కుమారుడి దుస్తులపై విమర్శలు చేసిన కేటీఆర్ స్థాయి తన కుమారుడి కంటే తక్కువని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ కుటుంబం అవినీతి ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై దాడులను సహించేది లేదని హెచ్చరించారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావు సైతం బీఆర్‌ఎస్ నేతల తీరును ఖండించారు. మీడియాకు రక్షణ కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కేటీఆర్ స్థాయి నా కుమారుడి కంటే తక్కువ అంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా మేడిపల్లి మండలంలో పర్యటించిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తన కుమారుడు ఖరీదైన దుస్తులు ధరించినందుకు బీఆర్‌ఎస్ పార్టీ విమర్శించడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. 'నా కొడుకు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీఆర్ ఓర్వలేకపోయాడు. కేసీఆర్ కొడుకు నా కుమారుడితో కొట్లాడుతాడు. అదే అతని స్థాయి' అని మండిపడ్డారు. తమ పిల్లలు ఎవరూ ఖరీదైన దుస్తులు వేసుకోకూడదా.. బిచ్చగాళ్లలా తిరగాలా అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్న వారిపై రెచ్చిపోయారు. 'మా పిల్లలు ఒక ఖరీదైన షర్ట్ వేసుకుంటే, బండి సంజయ్ వేల కోట్లు సంపాదించాడని ట్రోల్ చేస్తారు' అని ఆవేదన వ్యక్తం చేశారు.తాను ఇప్పుడిప్పుడే ఒక ఇల్లు కొన్నానని.. బీఆర్‌ఎస్, ముఖ్యంగా కేసీఆర్ కుటుంబం తనపై చేస్తున్న ఆరోపణలను రుజువు చేయాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. 'కేసీఆర్ కొడుకును, అతని కుటుంబాన్ని సవాల్ చేస్తున్నా. మీ కుటుంబం అంతా రండి. మా కుటుంబంతో సహా వస్తాం. ఏ గుడికైనా పోదాం, బినామీలతో సహా ఆస్తులపై ప్రమాణం చేద్దాం' అని ఆయన కేటీఆర్‌కు నేరుగా సవాల్ విసిరారు.కేసీఆర్ గుండాయిజం తెలంగాణలో నడవదని, నడవనివ్వమని బండి సంజయ్ తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్‌ఎస్ శ్రేణులు దాడులు చేయబోతున్నట్లు వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. 'ఏబీఎన్ మీద దాడి చేస్తామని బాహాటంగా చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుండటం సిగ్గుచేటు. తెలంగాణలో ఇకపై ఏ మీడియాపైన దాడి జరిగినా దానికి ప్రతిదాడి తప్పదు' అని బండి సంజయ్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ సమాజం ఇలాంటి ఊకదంపుడు హెచ్చరికలకు, దాడులకు భయపడదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, మీడియాకు అండగా నిలబడటానికి బీజేపీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన తెలియజేశారు.బండి సంజయ్ ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం తో కలిసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆయన ఘాటుగా విమర్శించారు.

# సుపరిపాలలో తొలి అడుగు ఇంటింటికి మన ప్రభుత్వ కార్యక్రమం



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 08:**
శ్రీకాళహస్తి పట్టణంలోని 20, 29వ వార్డులలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి కరపత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజలకు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్లు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలాంటి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారన్నారు. ఈ పథకాలన్నీ ప్రజలకు అందుతున్నాయా లేదా అని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. వాటన్నిటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. వైసిపి పార్టీలో కొంతమందికే బతకాలంటే ఎన్ని, కూటమి ప్రభుత్వంలో తన మన బేధం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కంటా రమేష్, గాదిపాకుల గోపీనాథ్, యూనిట్ ఇంచార్జ్ రమేష్ బాబు, ప్రతాప్, టిడిపి నాయకులు మీర్జా, సుజాతమ్మ, గోపి, భాస్కర్ గౌడ్, సురేష్, పోలూరు శ్రీనివాస్ రెడ్డి, చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 జయంతి వేడుకలు




**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,జూలై 08**
శ్రీకాళహస్తి పట్టణంలో వైయస్సార్ సర్కిల్ వద్ద ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 జయంతివేడుకలును శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధు సూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్త ల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి వైయస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ కలిసి వైయస్ రాజశేఖర్ రెడ్డిజయంతివేడుకలు ఘనంగా నిర్వహించుకున్నాం ముందు గా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలా భిషేకం నిర్వ హించి కేక్ కట్ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి భౌతి కంగా దూరమైన ఆయన ఏ విధమైన ఆశయాలతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు.మనందరికీ కూడా తెలుసు. ప్రతి నిరుపేదిక ఉండడానికి ఇల్లు, పేదలకు ఆరోగ్యశ్రీ పథకం, రైతులకు ఉచిత కరెంటు, అదేవిధంగా విద్యార్థులకు చదువు కునే దానికి ఫీజు రీయింబర్స్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, పథకాలన్నీటిని కూడా ప్రవేశపెట్టారు. అదేవిధంగా ప్రతి పేద వాడికి కూడా అందుబాటు 108 అంబులెన్స్ కూడా అందు బాటులో తీసుకొచ్చారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పెద్ది పేద వాడి మనస చిరస్థాయిగా నిలిచిపోయి నారు. అదేవిధం గా ముస్లింలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలియ జేస్తున్నాను. అటువంటి వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతివేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు. అదేవిధంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా వైయస్ జగన్మో హన్ రెడ్డి ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అనేక పథకాలను నవరత్నాలు ద్వార పథకాలను తీసుకొచ్చి.అనేకమంది లబ్ధి దారులకు అందించినారు. ఈ రాజకీయాల్లో గెలుపు ఓటమి అనేది శాశ్వ తం కాదు ఏదో కారణాలు అయ్యుండొచ్చు కానీ ఓట మిపా లైనా కూడా వైయస్సార్సీపి కార్య కర్తల్లో నాయకులు కానీ ధైర్యం ఎక్కడ కూడా కోల్పోలేదని ప్రతి పార్టీ యొక్క కార్యక్ర మాలలో అనునిత్యం పాల్గొంటు న్నారు.అంటే ఒకే ఒక్క ధైర్యం అది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి అని తెలియ జేస్తున్నా ను. ఈ కార్యక్రమానికి విజయ వంతం చేసినందుకు వైయ స్సార్సీపి నాయకులకు కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్య వాదాలు తెలియజేసుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో ఉన్నం వాసుదేవ నాయుడు,చంద్రయ్య నాయుడు, షేక్ సిరాజ్ బాషా, పఠాన్ ఫరీద్, శివ యాదవ్, పగడాల రాజు,శ్రీవారి సురేష్, కంటా ఉదయ్ కుమార్, గోర,బాలిశెట్టి చంద్రశేఖర్, సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్,డాక్టర్ శంకర్, కొల్లూరు హరినాథ్ నాయుడు, ముగరాల గణేష్,కోగిల రాజేం ద్ర, వీరేంద్ర, జగదీశ్వ రయ్య,సాయిబాబా నాయుడు, సుదర్శ న్ రావు, సునీత సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త వైయస్సార్ జన్మదిన వేడుకలు



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 08:**
ప్రజాపాలన తెలిసిన వ్యక్తిగా సంక్షేమపథ కాల సృష్టికర్తగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి చరిత్ర ఎక్కారని పలువురు వైసిపి నాయకులు అన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతిని పురస్కరించుకొని స్థానిక చౌడేపల్లి బస్టాండ్‌లో ఆయన విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. విగ్రహానికి పూలమాలవేసి భారీ కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. రాష్ట్ర ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధిని సైతం ప్రపంచద ేశాలు కొనియాడేలా పాలించి చూపిన ఘనత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కిందన్నారు. అనంతరం ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ్పిటిసి దామోదర్ రాజు మండల అధ్యక్షుడు నాగభూషణం రెడ్డి ఎంపీపీ గాజుల రామ్మూర్తి ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్ సుధాకర్ రెడ్డి వైకాపా విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్య దర్శి కళ్యాణ్ భరత్ మండల కార్యదర్శి టానాదర్ నాగరాజా మాజీమండల అధ్య క్షుడు కూరపర్తి అంజిబాబు రుక్మిణమ్మ బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర నారాయణ,తొండ శ్రీరాములు, హరీష్, రాయల్ పవన్, రాయల్ రవిచంద్ర రెడ్డి, సర్పంచులు శ్రీరాం భరత్ వరుణ్ ఓబుల్ రెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 34 కి.మీ మైలేజీ ఇచ్చే ఈ చౌక కారుపై లక్ష రూపాయల తగ్గింపు




మారుతి సుజుకి ఈ కారు డ్యూయల్ టోన్ ఎక్స్టీరియర్ తో వస్తుంది. ఈ కారులో స్మార్ట్ ప్లే నావిగేషన్ తో పాటు స్మార్ట్ ప్లే స్టూడియో కూడా ఉంది. ఈ కారులో 4 స్పీకర్లు కూడా ఉన్నాయి. మారుతి సుజుకి ఈ నెలలో తన అరీనా అవుట్‌లెట్‌ల ద్వారా విక్రయించే మోడళ్లపై డిస్కౌంట్లను అందిస్తోంది. ఈ వాహనాల జాబితాలో మారుతి సుజుకి వాగన్ ఆర్ పేరు కూడా ఉంది. ఈ బెస్ట్ సెల్లింగ్ హ్యాచ్‌బ్యాక్‌పై భారీ డిస్కౌంట్‌ను అందిస్తోంది కంపెనీ. వాగన్ ఆర్ ఎల్ఎక్స్ఐ 1.0 పెట్రోల్ మాన్యువల్ వేరియంట్, వాగన్ ఆర్ ఎల్ఎక్స్ఐ సిఎన్జి మాన్యువల్ పై అత్యధిక డిస్కౌంట్ రూ.1.05 లక్షలుగా ఉంది. దీనితో పాటు వాగన్ ఆర్ 1.0ఎల్ పెట్రోల్ మాన్యువల్ పై రూ.95 వేలు, వాగన్ ఆర్ 1.0ఎల్ పెట్రోల్ ఎఎమ్‌టి పై రూ.1 లక్ష, వాగన్ ఆర్ 1.2ఎల్ పెట్రోల్ మాన్యువల్ పై రూ.95 వేలు, వాగన్ ఆర్ 1.2ఎల్ పెట్రోల్ ఎఎమ్‌టి పై రూ.1 లక్ష డిస్కౌంట్ అందుబాటులో ఉంది. సీఎన్‌జీ మోడల్ మైలేజీ లీటర్‌కు 34 వరకు ఇవ్వనుంది. మారుతి వాగన్ ఆర్ జపనీస్ ఆటోమేకర్ల అత్యంత ప్రజాదరణ పొందిన హ్యాచ్‌బ్యాక్ కారు. మారుతి వాగన్ ఆర్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 5,78,500 లక్షల నుండి ప్రారంభమవుతుంది. దీని టాప్ స్పెక్ వేరియంట్‌ను కొనుగోలు చేయడానికి మీరు రూ. 7,61,500 చెల్లించాల్సి ఉంటుంది. మారుతి వ్యాగన్ ఆర్ 1197 సిసి, కె12ఎన్, 4-సిలిండర్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంటుంది. ఈ కారులోని ఈ ఇంజిన్ 6,000 ఆర్‌పిఎమ్ వద్ద 66 కిలోవాట్ లేదా 89.73 పిఎస్‌ల శక్తిని, 4,400 ఆర్‌పిఎమ్ వద్ద 113 ఎన్ఎమ్‌ల టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మారుతి సుజుకి ఈ కారు డ్యూయల్ టోన్ ఎక్స్టీరియర్ తో వస్తుంది. ఈ కారులో స్మార్ట్ ప్లే నావిగేషన్ తో పాటు స్మార్ట్ ప్లే స్టూడియో కూడా ఉంది. ఈ కారులో 4 స్పీకర్లు కూడా ఉన్నాయి. ఈ కారులో ఆటో గేర్ షిఫ్ట్ టెక్నాలజీ కూడా ఉంది. వాగన్ ఆర్‌లో వాలులపై ప్రయాణించడానికి హిల్ హెూల్డ్ అసిస్ట్ ఫీచర్ ఉంది. ఇప్పుడు భద్రత కోసం ఈ కారులో 6 ఎయిర్ బ్యాగ్స్ ఫీచర్ కూడా చేర్చింది కంపెనీ.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పై స్పందించిన బొజ్జల రిషితారెడ్డి




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 08:**
శ్రీకాళహస్తి వైసీపీ మాజీఎమ్మెల్యే నల్లప రెడ్డి, ప్రసన్న కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వెమి రెడ్డి, ప్రసాంతి రెడ్డి, పై చేసిన అవమానకర వ్యాఖ్యలను శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, సతీమణి బొజ్జల రిషితా రెడ్డి, తీవ్రంగా ఖండించారు. వైసీపీ నేతలకు అసలు మహిళలపై ఎలాంటి గౌరవంలేదని రాష్ట్రంలో ఇప్పటికీ వైసీపీ నేతలు మహిళలపై మాటలతో దాడులు చేస్తున్నా రని ప్రజలుదీనిని విశ్వసించరని తెలిపారు. మహిళల పట్ల వైసీపీకి ఎప్పుడూ గౌరవం ఉండదు. ఇంతటి స్థాయిలో కూడా వైఎస్ జగన్ తన తల్లి, సోదరి పట్ల సక్రమ గౌరవం చూపలే కపో యారు. అని పేర్కొన్నారు. ఆసెంబ్లీ సమావేశాల్లోనూ వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పై తీవ్ర అవమా నకర వ్యాఖ్యలు చేసిన సందర్భం అందరికీ గుర్తుందని ఆమె తెలిపారు. వైసీపీ పాలనలో మహిళలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు, గత పాలనలో రాష్ట్రంలో మహిళలపై నేరాలుగణ నీయంగా పెరిగాయి, మహిళా సంక్షేమం కోసం ఇచ్చిన హామీలుఅమలు కాలేదు. కూటమి ప్రభుత్వంవచ్చాక మహిళలకు అన్నిరంగాలలో ప్రాధాన్యతనిస్తూ మహిళారక్షణకు గౌరవానికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపిన బొజ్జల రిషితా రెడ్డి.

# శ్రీలంక జట్టు ప్రకటన.. స్టార్ ప్లేయర్లు రీ ఎంట్రీ




బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు 17 మందితో సభ్యులతో కూడిన తమ జట్టును శ్రీలంక క్రికెట్ మంగళవారం ప్రకటించింది. ఈ జట్టుకు చరిత్ అసలంక సారథ్యం వహించనున్నాడు. కాగా గత కొంతకాలంగా జాతీయ జట్టుకు దూరంగా ఉంటున్న స్టార్ ఆల్‌రౌండర్లు దసున్ షనక చమిక కరుణరత్నేలకు సెలక్టర్లు తిరిగి పిలుపునిచ్చారు. అదేవిధంగా యువ పేసర్ ఎషాన్ మలింగకు తొలిసారి లంక టీ20 జట్టులో చోటు దక్కింది. ఐపీఎల్, సౌతాఫ్రికా టీ20 వంటి ఫ్రాంచైజీ లీగ్స్‌లో మలింగ అద్భుతమైన ప్రదర్శనతో సెలక్టర్లను ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే అతడిని సెలక్టర్లు టీ20 జట్టులోకి తీసుకున్నారు. మలింగకు డెత్‌లో బౌలింగ్ చేసే సత్తా ఉంది. ఇక ఈ జట్టులో కెప్టెన్ అసలంకతో కుశాల్ మెండిస్, నిస్సాంక, కమిందు మెండిస్ వంటి స్టార్ బ్యాటర్లు ఉన్నారు. బౌలింగ్ విభాగంలో మతీషా పతిరాన, వానిందు హసరంగా, నువాన్ తుషారా వంటి కీలక ప్లేయర్లు ఉన్నారు. కాగా ఈ సిరీస్ టీ20 వరల్డ్‌కప్-2026 సన్నాహాల్లో భాగంగా జరగనుంది. ఇరు జట్ల మధ్య టీ20 సిరీస్ జూలై 10 నుంచి ప్రారంభం కానుంది. కాగా వచ్చే ఏడాది జరగనున్న పొట్టి ప్రపంచకప్‌నకు శ్రీలంక, భారత్‌లు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఇక ఇప్పటికే మూడు వన్డేల సిరీస్‌లో శ్రీలంక, బంగ్లా జట్లు చెరో విజయంతో సమంగా ఉన్నాయి. సిరీస్ ఫలితాన్ని తేల్చే మూడో వన్డే పల్లెకలే వేదికగా మంగళవారం జరుగుతోంది.

**బంగ్లాతో టీ20 సిరీస్‌కు శ్రీలంక జట్టు**
చరిత్ అసలంక (కెప్టెన్), పాతుమ్ నిస్సాంక, కుసల్ మెండిస్, దినేష్ చండిమల్, కుసల్ పెరీరా, కమిందు మెండిస్, అవిష్క ఫెర్నాండో, దసున్ షనక, దునిత్ వెల్లలగే, వనిందు హసరంగా, మహేశ్ తీక్షణ, జెఫ్రీ వందెర్సే, చమిక కరుణరత్నే, మతీషా పతిరనా, నువాన్ తుషార, బినుర ఫెర్నాండో, ఎషాన్ మలింగ.

# శ్రీబోయకొండ గంగమ్మకు విరివిగా విరాళాలు

**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, జూలై 08:**



చౌడేపల్లిమండలము, దిగువపల్లి గ్రామ ములో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతు న్న,కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీబోయ కొండ గంగమ్మ దేవస్థానము నకు మంగళవారం రోజు శరామోజీ గౌడ మంజుల, బెంగళూరు వారు రూ.25,000 /-లు, ఎం.మాధవ రెడ్డి ఎం. రాధా రాణి, మదనపల్లి వారు రూ.10,000/- ఉచిత అన్నదాన వినియోగమునకు విరాళముగా ఇచ్చి యున్నారు. వీరికి దేవస్థాన ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి జె.ఏకాం బరం వీరికి శ్రీఅమ్మవారి దర్శన భాగ్యము కలుగజేసి తీర్థ ప్రసాదములు అందజేసి సత్కరించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అతడు కోహ్లి, టెండుల్కర్ స్థానాన్ని భర్తీ చేస్తున్నాడు: ఇంగ్లండ్ మాజీ బ్యాటర్



టీమిండియా టెస్టు కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌పై ఇంగ్లండ్ మాజీ బ్యాటర్ మార్క్ బుచర్ ప్రశంసలు కురిపించాడు. మిడిలా ర్డర్‌లో కీలకమైన నాలుగో స్థానంలో చక్కగా రాణిస్తున్నాడని.. సచిన్ టెండుల్కర్, విరాట్ కోహ్లిల స్థానాన్ని అతడు భర్తీ చేస్తున్నాడని కొనియాడాడు. తీవ్రమైన ఒత్తిడిలోనూ బ్యాటర్‌గా అదరగొడుతున్నాడని.. మంచినీళ్లప్రాయంలా పరుగుల వరద పారిస్తున్నాడని ప్రశంసించాడు. ఇంగ్లండ్ పర్యటన సందర్భంగా గిల్ భారత టెస్టు జట్టు కెప్టెన్‌గా తన ప్రయాణం మొదలుపెట్టిన విషయం తెలిసిందే. టెండుల్కర్- ఆండర్సన్ ట్రోఫీలో భాగంగా ఐదు టెస్టుల సిరీస్‌లో తొలుత టీమిండియాను ఓటమి పలకరించింది. లీడ్స్‌లో శుబ్‌మన్ గిల్ సహా కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ (రెండు సెంచరీలు) శతక్కొట్టినా.. బౌలింగ్, ఫీల్డింగ్ వైఫల్యం వల్ల ఓటమిపాలైంది. అయితే, రెండో టెస్టులో మాత్రం ఆ తప్పిదాన్ని పునరావృతం చేయలేదు. మరోసారి బ్యాటర్‌గా దుమ్ములేపిన గిల్.. కెప్టెన్‌గానూ అదరగొట్టాడు. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) కొట్టిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. రెండో ఇన్నింగ్స్‌లో భారీ శతకం (161)తో అలరించాడు. సారథిగానూ తనదైన వ్యూహాలతో ముందుకు సాగి జట్టుకు చారిత్రాత్మక? విజయం అందించాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లండ్‌ను ఏకంగా 336 పరుగులతో ఓడించిన భారత్.. ఈ వేదికపై తొలిసారి విజయభేరి మోగించింది. ప్రస్తుతానికి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఈ నేపథ్యంలో శుబ్‌మన్ గిల్‌ను ఉద్దేశించి మార్క్ బుచర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "క్రీడా ప్రపంచంలో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ఉండటం కంటే ఒత్తిడితో కూడిన బాధ్యత మరొకటి ఉండదు. ప్రతీ అడుగును నిశితంగా పరిశీలిస్తూ విమర్శలు చేస్తూ ఉంటారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో కోహ్లి, టెండుల్కర్ స్థానాన్ని గిల్ భర్తీ చేస్తున్నాడని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అతడిపై ప్రస్తుతం తీవ్రమైన ఒత్తిడి ఉంది. అయినా సరే.. మంచినీళ్లప్రాయంగా తన పని చేసుకుంటూ పోతున్నాడు. కొత్త బాధ్యతను ఎంతో చక్కగా, సౌకర్యవంతంగా నిర్వర్తిస్తున్నాడు" అని గిల్‌పై బుచర్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఇండియా టుడేతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశాడు. కాగా భారత్- ఇంగ్లండ్ మధ్య మూడో టెస్టు (జూలై 10-14)కు లార్డ్స్ వేదిక.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143